# ఫీజు బకాయిలు మంజూరు చేయాలి




ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట లక్ష్మణ్

హిమాయత్‌నగర్, అక్టోబర్ 27 : రాష్ట్రంలోని విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను మంజూరు చేసేంత వరకు పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫీజు రియింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ రూ. 7,800 కోట్లు బకాయిలు ఉండటంతో 13 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గందరగోళంగా మార్చివేసి విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిన ఇంత వరకు విద్యారంగ సమస్యలపై ఒక్క సమీక్షాసమావేశం నిర్వహించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రాథమిక స్కూల్స్ మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలున్నాయని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని లేని పక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటిక్యాల రామకృష్ణ, రాఘురాం, గ్యార నరేశ్, నాగజ్యోతి, లెనిన్ పాల్గొన్నారు.

## సమస్యలు దృష్టికి తీసుకురావాలి

జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ డివిజన్‌లో సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ బస్తీల ప్రతినిధులు కార్పొరేటర్‌ను కలిసి సమస్యలు వివరించారు. డివిజన్ నాయకుడు ఇక్బాల్ ఏర్పాటుచేసిన దావత్ ఈ గార్వీ షరీఫ్ కార్యక్రమానికి హాజరై విందులో పాల్గొన్నారు.

## పటాకుల దుకాణాలకు టెంపరరీ ట్రేడ్ లైసెన్స్‌లు

జూబ్లీహిల్స్ : దీపావళి సందర్భంగా పటాకుల విక్రయ దుకాణాదారులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి చేస్తున్నారు. దరావత్ చెల్లించిన వారికి అధికారులు టెంపరరీ ట్రేడ్ లైసెన్స్ జారీ చేస్తున్నారు. క్రాకరీ షాపుల ఏర్పాటుకు వ్యాపారులు హోల్‌సేల్ దుకాణాలకు రూ.66 వేలు, రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు డీడీ చెల్లించాల్సి ఉంటుంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్, పోలీసు విభాగాల నుంచి ఎన్‌ఓసీ ఉంటేనే అనుమతి లభిస్తుంది. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న దుకాణాలకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తున్నామని ఎస్ఎస్ విజయ్ కుమార్ తెలిపారు. రిటైల్ దుకాణాలను 5 రోజులు, హోల్‌సేల్ దుకాణాలను 10 రోజులు కొనసాగించాలని సూచించారు. ప్రైవేట్ స్థలంలో ఏర్పాటుచేసుకునే దుకాణాలకు స్థలం యజమాని అనుమతి పత్రం, పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటుచేసుకునే దుకాణాలకు పీసీబీ, పోలీసు, ఫైర్ విభాగాల నుంచి ఎన్‌ఓసీ సమర్పించాలని తెలిపారు.

## ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

సుల్తాన్‌బజార్ : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఆదివారం ముగిశాయి. కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు సమయంలోపే వచ్చారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి నేతృత్వంలో ఎస్సైలు మధుసూదనాచారి, అంకం నరేశ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కోఠి మహిళా వర్సిటీలోని వింగ్-ఏలో 792 మందికి 721 పరీక్ష రాశారు. వింగ్-బీలో 864 మందికి 777 మంది హాజరయ్యారు. వివేక్ వర్ధిని కళాశాలలో 528 మందికి గాను 443 మంది పరీక్షకు హాజరయ్యారు.

## అద్భుతమైనది ఆయుర్వేద వైద్యం




అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మమతా కస్తూరి

వెంగళరావునగర్, అక్టోబర్ 27 : సహజ సిద్ధంగా లభించే ఆయుర్వేద వైద్యం అద్భుతమైనదని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మమతా కస్తూరి అన్నారు. ఆదివారం ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని 9వ జాతీయ ఆయుర్వేద వేడుకలు నిర్వహించారు. దవాఖాన నుంచి కల్యాణ్ నగర్ చౌరస్తా మీదుగా ఎస్.ఆర్.నగర్ ఉమేశ్ చంద్ర విగ్రహం కూడలి దాటుకుని ఈఎస్ఐ దవాఖాన మీదుగా ఆయుర్వేద దవాఖానకు అవగాహన నడక చేరుకున్నది. సూపరింటెండెంట్ డాక్టర్ మమతా కస్తూరి మాట్లాడుతూ.. పంచమ వేదంగా ఆయుర్వేద వైద్యవిధానం కీర్తించబడిందన్నారు. ప్రకృతిలో లభించే మొక్కల ద్వారా దివ్యమైన ఔషధాలను తయారు చేసి రోగాల నుంచి విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు. ఆయుర్వేద వైద్యంలో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ ప్రభుత్వ బూర్గుల రామకృష్ణారావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, దవాఖాన ఆర్ఎంవో రాంబాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యశోద, కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

## కళలను భావితరాలకు అందించాలి

వెంగళరావునగర్, అక్టోబర్ 27 : మన సంస్కృతి, కళలను భావితరాలకు అందించాలని భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. ఆదివారం అమీర్‌పేట కమ్మ సంఘం కార్యాలయంలో భారత రంగస్థలి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నాట్యమార్గం పేరిట 30 రోజుల కూచిపూడి నాట్య శిక్షణా శిబిరాన్ని మామిడి హరికృష్ణ ప్రారంభించారు. కూచిపూడి కళలోని విశేషాలను విపులంగా వివరిస్తూ శిక్షణా శిబిరం ఉంటుందని, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ నాట్య గురువులు కోకా విజయలక్ష్మి, జి.రవి కూచిపూడి, మధుమతి కులకర్ణి తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ ప్రెసిడెంట్ డాక్టర్ సంగబట్ల నరసయ్య, డాక్టర్ కె.సూర్య, ఎం.మణిమాల పాల్గొన్నారు.



శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, విజయలక్ష్మి, రవి



## హిందీ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

బండ్లగూడ, అక్టోబర్ 27: శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ హిందీ స్కూల్ అసిస్టెంట్ రూపాదేవి డాక్టరేట్ అందుకున్నారు. ' రాజేంద్ర యాదవ్ కె కథా సాహిత్య మే చేతనా కే ఆయా ' అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా ఓయూ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని రూపాదేవి తెలిపారు. సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెను అభినందించారు. పరిశోధనకు సహకరించిన ఉపాధ్యాయులకు రూపాదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## యూపీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలి



షౌకత్‌నగర్ యూపీహెచ్‌సీని సందర్శించిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, అక్టోబర్ 27 : బంజారాహిల్స్ రోడ్ నం.3లోని షౌకత్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూడాలని, వైద్యులు సకాలంలో రావడం లేదని కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం యూపీహెచ్‌సీని సందర్శించిన కార్పొరేటర్‌కు స్థానికులు పలుఅంశాలపై ఫిర్యాదు చేశారు. డాక్టర్ అందుబాటులో ఉండడం లేదని, నర్సింగ్ సిబ్బంది సకాలంలో రావడం లేదని, మందులు సరిగా ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయడంతో ఎస్‌పీహెచ్‌వో డా.విజయనిర్మలకు ఫోన్ చేసిన కార్పొరేటర్ వెంటనే డ్యూటీ డాక్టర్‌ను నియమించాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



ప్రశాంత్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ నూతన కమిటీ సభ్యులు ఆదివారం మేయర్ లతాప్రేమ్‌గౌడ్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. ప్రశాంత్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

\- బండ్లగూడ

## ప్రతియేటా పరీక్షలు చేయించుకోవాలి




ఎనిమిదిమందిలో ఒకరు రొమ్ము క్యాన్సర్ బారిన పడే అవకాశముందని, ముందుగా గుర్తిస్తే 96 శాతం మరణాలు తగ్గించవచ్చని వీ ఫర్ ఉమెన్ సంస్థ వ్యవస్థాపకురాలు డా.ప్రతిభాలక్ష్మి అన్నారు. కేబీఆర్ పార్క్ వద్ద రొమ్ము క్యాన్సర్ మాసం సందర్భంగా వీ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో 2కే వాక్ నిర్వహించారు. 20 ఏండ్లు దాటిన వారు ప్రతియేటా పరీక్షలు చేయించుకోవాలని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు డా.రవికుమార్ సూచించారు. గ్రంథాలయ శాఖ చైర్మన్ ప్రొ. రియాజ్, డా. మదన్‌మోహన్, డా.అన్నపూర్ణ, సిటీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

\- బంజారాహిల్స్

## సమన్వయంతో అభివృద్ధి పథంలో నడుద్దాం



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 27: సమన్వయంతో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించుకుందామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యేను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రేమావతిపేట్, వాంబే కాలనీ, ఆప్కో కాలనీ, మార్కండేయ నగర్, సాయిబాబానగర్ కాలనీ, బాబుల్‌రెడ్డి నగర్ కాలనీల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీలు, బస్తీల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరల పంపిణీ



జూబ్లీహిల్స్ రోడ్ నం.5లోని దుర్గాభవానీనగర్ బస్తీలో దీపావళి సందర్భంగా జీహెచ్‌ఎంసీ స్వీపర్లకు బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చీరలు పంపిణీ చేశారు. బస్తీ అధ్యక్షుడు వి.గౌడ్ నాయక్, ప్రధాన కార్యదర్శి జానీ నాయక్, ఆర్.పాండు నాయక్, శ్రీను నాయక్, శ్రీను పాల్గొన్నారు.

\- బంజారాహిల్స్

## టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



శంషాబాద్ టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. మండలాధ్యక్షుడిగా డి.బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నాను, ఉపాధ్యక్షుడిగా కే శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.లక్ష్మి, కోశాధికారిగా డి.వెంకటేశ్, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, మంజుల, జ్యోతి, పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణలతను ఎన్నుకున్నారు.

\- శంషాబాద్ రూరల్



## దుర్గామాత ఆలయంలో పూజలు

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని పురాతన దుర్గామాత ఆలయ పునరుద్ధరణ పనులను ఆదివారం ప్రారంభించారు. గర్భాలయంలోని విగ్రహాన్ని గోమాత ద్వారా తీయించారు. వేదపండితులు మహేశ్, భవాని ఆధ్వర్యంలో పూజలు చేశారు. శెట్టిగారి వసంతరావుసుజాత దంపతులు, శెట్టిగారి రమేశ్, నరేందర్, కొలన్ సుభాష్‌రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొండ్ర నర్సింహ, బర్ల మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, వనం నర్సింహ, సబాద విజయ్‌కుమార్, జెవంత్, కళావతి, రవి, శ్రీను, హరి, శ్రీశైలం, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

\- మైలార్‌దేవ్‌పల్లి

## చెత్త అక్కడే.. చెత్త వాహనం అక్కడే




ఇందిరానగర్ డబుల్ బెడ్రూం గృహ సముదాయంలో పారిశుధ్యం లోపించింది. నాలుగు రోజులుగా చెత్త సేకరణ జరుగకపోవడంతో అక్కడ ఆవరణ కంపుకొడుతోంది. స్వచ్ఛ ఆటో టిప్పర్ చెడిపోవడంతో డీ, సీ బ్లాక్ మధ్యలో పార్కు చేసి వెళ్లిపోయారు. దాంతో ఆ వాహనంలో చెత్త వేయడంతో అది నిండిపోవడంతో రోడ్డుపై వేశారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గృహ యజమానులు ఆరోపిస్తున్నారు. కొన్ని రోజులుగా డబుల్ గృహాలకు వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్లు సైతం వెలుగడం లేదని, దీంతో రాత్రి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

\- ఖైరతాబాద్



## బీజేఆర్ యూత్ అధ్యక్షుడిగా జయరాజ్



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ దర్గాఖలీజ్‌ఖాన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నిక బీజేఆర్ యూత్ సలహాదారులు మాలకీరత్నం, ఎస్.రాజు, పి రామరాజు సమక్షంలో జరిగింది. బీజేఆర్ యూత్ అధ్యక్షుడిగా కె.జయరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం.శామ్యూల్, కార్యదర్శిగా ఎం.మనోజ్, సంయుక్త కార్యదర్శిగా బి.జగదీశ్, కోశాధికారిగా సునీల్, క్రీడాధికారిగా ప్రదీప్, కల్చరల్ విభాగంలో డిన్ను, నిర్వాహణదారుడిగా పి.ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. బీజేఆర్ యూత్ అధ్యక్షుడు జయరాజ్ మాట్లాడుతూ.. యువత కోసం తనవంతు సహకారం అందిస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

\- బండ్లగూడ

## బీసీ కులగణనకు కృషి చేయాలి

కాచిగూడ : జనగణనలో కులగణన పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న బీసీ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి పరిష్కరించేలా కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

## వాడీవేడిగా ఎమ్మెల్యే కాలనీ సొసైటీ సర్వసభ్య సమావేశం




బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీ సొసైటీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు నారాయణరెడ్డి

బంజారాహిల్స్, అక్టోబర్ 27 : బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీ సొసైటీ ( శ్రీ వెంకటేశ్వర కో - ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ) సర్వసభ్య సమావేశం ఆదివారం వాడీవేడిగా జరిగింది. ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. కాలనీలో చెత్త సమస్యలు, అక్రమ పార్కింగ్‌తో పాటు ఇష్టారాజ్యంగా బయటి నుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు.

దీనికి స్పందించిన సొసైటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ.. అక్రమ పార్కింగ్ వ్యవహారంతో పాటు జీహెచ్‌ఎంసీ చేపట్టాల్సిన శానిటేషన్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గత పాలకమండలి చేసిన చర్యల వల్ల ఆదాయపు పన్ను శాఖకు రూ.50 లక్షల దాకా సొసైటీ చెల్లించాల్సిన పరిస్థితి ఎదురవుతోందని గణాంకాలను సమావేశంలో సభ్యులకు వివరించారు.

సొసైటీలో ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు నివాసితుల సమస్యలు పరిష్కరించేందుకు నెలవారీగా మెయింటెనెన్స్ చార్జీలు విధించాలనే ఆలోచనను సమావేశంలో ప్రతిపాదించగా ఏకాభిప్రాయం కుదరలేదు. సొసైటీకి రావాల్సిన బకాయిలు, సీసీ కెమెరాల పునరుద్ధరణ విషయాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎం.ఉదయ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి సరళ రాజ్యలక్ష్మి, రమేశ్‌రెడ్డి, లింగయ్య, విజయ్‌కుమార్, రిధిమ, ప్రతిమ, అజంఖాన్ పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు



బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు

ఎర్రగడ్డ, అక్టోబర్ 27: నాగర్‌కర్నూల్‌లో ఆదివారం జరిగిన మాలల ఆత్మగౌరవ సభకు బోరబండ ప్రాంతం నుంచి దళిత ఉద్యమ నాయకులతో కలిసి అధికసంఖ్యలో తరలివెళ్లారు. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ' హలో మాల.. చలో నాగర్‌కర్నూల్ ' నినాదాలతో వివిధ వాహనాల్లో వారంతా బయల్దేరారు. దారి పొడవునా వివిధ కూడళ్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేస్తూ ముందుకు కదిలారు. విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గుడిమల్ల వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జై భీమ్ యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు పవనం శివశంకర్ (బొట్టు శివ), ప్రధాన కార్యదర్శి దశరథం, షరాబంద్, కిరణ్‌కుమార్, గోపాస్ రవి, శ్రీనివాస్ నేతృత్వంలో హలో మాల.. చలో నాగర్‌కర్నూల్ కార్యక్రమానికి ఏర్పాట్లు జరిగాయి.

## నిజాయితీకి నిలువుటద్దం డాక్టర్ లక్ష్మణ్ రావు



నిజాయితీకి నిలువుటద్దం మాజీ జస్టిస్ డాక్టర్ అంబటి లక్ష్మణ్ రావు అని వక్తలు అన్నారు. ఆదివారం నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో డాక్టర్ లక్ష్మణ్ రావు సంస్మరణ సభ జరిగింది. లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, విశ్రాంత చీఫ్ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి భీం రెడ్డి, రిటైర్డ్ జస్టిస్‌లు గ్రంథి భవాని ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.

\- ఖైరతాబాద్

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that under the instructions of my clients i) Noor Bhasha Siddaiah, S/o. Mastan, 2) Noor Basha Ajabhi, W/o.Noor Basha Siddaiah, 3) Noorbash Durga Prasad, S/o.Noor Basha Siddaiah, 4) Noorbhash Rajiya, W/o.Noorbhash Durga Prasad, 5) Nur Bhash Nagoor, S/o.Noor Bhasha Siddaiah and 6) Smt. Shaik Sulthana, W/o. Nur Bhash Nagoor all R/o. H.No. 5, Venkayalapadu, Inkollu, Pusapadu village, Prakasam District presently residing at H.No. 8-4-300/1/A, Tower B 906, Kalpataru Residency, Ashok Marg, Prem Nagar, Erragadda, VTC: Sanathnagar, P.O. Sanathnagar I.E. Hyderabad, Telangana-500018, Cell No. 9849472141 and they purchased the House bearing No. 370/L1/2RT, and Municipal No.7-1-621/368, admeasuring 273.33 Sq. yards or 228.50 Sq. Mtrs., situated at Sanjeeva Reddy Nagar, Hyderabad and bounded by North; House No.369/L2/2RT, South: House No. 371/ L2/2RT, East: House No.383/L1/2RT, West: 30 Wide Road through a regd. Sale Deed Doc.No.2516/2022 of SRO S.R. Nagar from M/s.Srikanth Entertainment Pvt., Ltd., rep. by its managing director Sudhakar Pallamala. That on 15-10-2024, they noticed that the original link documents i.e., 1) Sale Deed Doc. No.1711/2006, Book-I, Dt.12-06-2006 & 2) Sale Deed Doc.No.199/2006, Book-I, Dt. 27.01.2006, both document Registered at SRO S.R. Nagar pertaining to the above said property were lost from their vendor's bank i.e., Bank of India, Sanjeevareddy Nagar Branch, as such my client hereby request the public that if anyone found kindly return the same to me or to my clients. If any person having any objections may notify the same to me or to my above said clients within (7) days of publication of this notice. If anyone misuses the said document my clients will not be responsible.

Sd/- **V. LINGASWAMY,** M.B.A.LL.B
Advocate Plot No.37, Maitripuram Colony, Karmanghat, Saroornagar, R.R. District-500 079, Cell No.9848389497.

**PUBLIC NOTICE**

The public in general and all concerned in particular are informed that my Clients Smt. Veeeramalla Srilakshme, W/o. Rama Rao Vankayala and Sri Rama Rao Vankayala, S/o. Anjaneyulu, both wife and husband R/o. Flat No. G-1, Sri Prasada Nilayam, 8-3-1116/4, Kesavanagar, Srinagar Colony, Hyderabad, T.S-500073 are intending to buy All that the Flat No. 204 Second floor Capri Towers Bearing GHMC Municipal No. 8-3-1100/204 (PTIN No. 1100833494) admeasuring 1415 Sq.Ft along with car parking 130 Sq.Ft with undivided share of land admeasuring 42.30 Sq.Yds out of 1100 Sq.Yds Constructed on Plot No. 112, Bearing GHMC Muncipal No. 8-3-1100/2 to at Srinagar Colony, Hyderabad, T.S. from its owner Smt. Satya Lakshmi Valluri, W/o. Sri Ravi Valluri, aged 54 years, Current R/o. Apartment No. 1304, Ivory Court IV Essel Tower, Mahatma Gandhi Road, Sikandrpuur, Ghosi (68), Gurgaon, Haryana-122002, Permanent R/o. Villa No. 3, Salasar Greens, Sarona, Near Sankalp Hospital, Raipur, Chattisgarh-492099. And the undersigned Advocate is investigating the title of the said plot.

Therefore, All persons having or claiming any right, title, claim, demand or estate interest in respect of the said property or to any part thereof by way of sale, exchange, mortgage, let, lease, lien, charge, maintenance, license, gift, inheritance, share, possession, easement, trust, bequest possession, assignment or encumbrance of whatsoever nature or otherwise are hereby requested to intimate to the undersigned in writing at the address mentioned below of any such claim accompanied with all necessary and supporting documents within 15 days from the date of publication hereof, failing which it shall be presumed that there are no claims and that claims, if any, have been waived off and the undersigned shall proceed to issue a Title Certificate in respect of the same.

**Sd/- A.Venkateshwara Reddy,**
B.E, M.B.A (Corp. Law), LLM (IPR), P.G.D.C.L & P.G.D. ADR
Advocate, Hyderabad
Office at H.No:17-1-382/k/B/26, Balaji Nagar,, Champapet, Hyderabad-59, Mobile: 996601800.